పర్యావరణహితం అందరి బాధ్యత

- సింగరేణి సీఅండ్ఎండీ ఎన్ బలరాంనాయక్

మాట్లాడుతున్న సీఎండీ బలరాం నాయక్

గోదావరిఖని, ఆగస్టు 21: సింగరేణి వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటే మెగా ప్లాంటేషన్ కార్యక్రమం లో మేడిపల్లి ఓసీపీ గనిలో ఘనంగా జరిగింది. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూ ర్, సింగరేణి సీఎండీ ఎన్ బాలరాం నాయక్, రామగుండం సీపీ ఎం శ్రీనివాస్, నగరపాలక మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ పాల్గొని మొక్కలు నాటి ప్లాంటేషన్‌ను ప్రారంభించారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం డీ లలిత్‌కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్‌కుమార్, ఎస్ఓటూ జీఎం రాంమోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఏరియా సేఫ్టీ అధికారి బైద్య, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సింగరేణి డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్, డీఎఫ్ఓ శివయ్య, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టీయూసీ ప్రెసిడెంట్, మిని మం వేజ్‌స్ అడ్వైయిజరీ బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్, సీఎంవోఐ నరసింహులు, యూనియన్ ప్రతినిధులు ఉన్నారు.

ఆర్జీ-1 రీజియన్‌లో..

ఆర్జీ-1 రీజియన్‌లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ మొక్కలు నాటారు.

సీఎండీకి వినతి

క్వాలిటీ విభాగంలో పనిచేస్తున్న కెమిస్ట్‌లు, టెక్నికల్ ఇన్‌స్పెక్టర్ల పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను పరిష్కరించాలని సీఎండీ బలరాం నాయక్‌కు కెమిస్ట్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ కెమిస్టులు గుల్ల మల్లి కార్జున్, నరసింహారెడ్డి, చెల్పూరి సతీష్, బీ రాజేందర్, శ్రీధర్, తిరుపతి, తదితరులు ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, ఆగస్టు 21 : పచ్చని సింగరేణిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని సంస్థ సీఅండ్ ఎండీ ఎన్ బలరాంనాయక్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం ఆర్జీ-2 ఏరియాలోని మహాపోతన కాలనీ కార్మిక కుటుంబాల క్వార్టర్స్ సముదాయంలో మొక్కలు నాటారు. సింగరేణి వ్యాప్తంగా ఒకే రోజు లక్ష మొక్కల నాటడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. దీనికి అనుగుణంగానే ఆర్జీ-2 ఏరియాలో 5,500 మొక్కలు నాటినట్లు తెలి పారు. కార్యక్రమంలో డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీని వాస్, ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుర్తింపు సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు మధుసూధన్, ఎస్ఓటుజీఎం ఎన్. వెంకటేశ్వర్‌రావు, డీజీఎం (ప) జీ. రాజేంద్రప్రసాద్, డీజీఎం(సి) ధనుంజయ్, ఏజీఎ (ఎ) ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ ముడిమడుగుల వంశీకృష్ణ S/o. రాజేష్, వయస్సు: 26 సం॥, వృత్తి: బిజినెస్, ఇ.నెం॥ 6-348, గ్రా॥ పుట్నూర్, మం॥ పాలకుర్తి, జి॥ పెద్దపల్లి, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రామగుండం, పాలకుర్తి మండల పరిధిలోని పుట్నూర్ గ్రామ శివారులోని సర్వేనెం. 86A/5/1b/2 విస్తీర్ణము 907.5 చ.గ.లు సరియగు 758.78 చదరపు మీటర్ల స్థలములోని ఇంటి నెం. 6-348 నిర్మించబడిన 769.50 చ.గ.ల ACC కప్పుగల ఇల్లు నిర్మాణము కలిగిన ఇంటికి పాన్ జతపరిచి ప్రకారం లోకల ఈ హద్దులు.

ఉత్తరం: రోడ్డు
దక్షిణం: ముడిమడుగుల మల్లయ్య గారి ఖాళీస్థలం
తూర్పు : ముడిమడుగుల రాజలింగు గారి ఇల్లు
పడమర : రోడ్డు

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుమన్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

CHANGE OF NAME

★I, T. AJAY S/o. RAMSINGH R/o. 3-1-36, Auto Nagar, Sircilla TG. Changed My Name As TAKUR AJAY SINGH S/o. TAKUR RAM SINGH As Per Aadhar & PAN Card.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అవగాహన సదస్సులు

- మంథని, ఆగస్టు21: మంథని జడ్పీ హెచ్ఎస్ విద్యార్థులకు డ్రగ్స్ వాడితే కలిగే నష్టాలపై ఎస్ఐ రమేశ్ అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు.
- యైటింక్లయిన్‌కాలనీ, ఆగస్టు 21 : స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో ఖని టూటౌన్ సీఐ ప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కరస్పాడెంట్ పాపి రెడ్డి, పోలీస్‌సిబ్బంది కృష్ణారెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.
- ముత్తారం, ఆగస్టు 21: ముత్తారం జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే జరిగే నష్టాలను వివ రించారు. విధ్యార్థులతో ప్రతిజ్ఞ చేయిం చారు. ఇక్కడ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి ఎల్ ఎన్ రావు, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ రాజేశం, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.
- జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 21: గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని రామగుండం ఎస్ఐ సమ్మయ్య అన్నారు. రామగుండంలోని నవోదయ పాఠశాలలో మత్తు పదార్థాల వినియోగం-అనర్థాలపై ఎస్ఐ అవగాహన కల్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఓటు హక్కుపై..

- సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 21: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కారోబార్, బీఎల్వోల తో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య సమావేశం నిర్వహించారు.వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

- ముత్తారం/కమాన్‌పూర్, ఆగస్టు 21: ముత్తారం ఎంపీడీవోగా ఎం సురేశ్, కమాన్‌పూర్ ఎంపీడీవోగా జీ లలిత బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. ముత్తారంలో పని చేస్తున్న లలిత కమాన్‌పూర్‌కు, కమాన్‌పూర్‌లో పని చేస్తున్న నరేశ్‌ను ముత్తారం మండలానికి బదిలీ చేయగా, ఆయా స్థానాల్లో బాధ్యతలు స్వీకరించారు.

సన్మానం

- రామగిరి, ఆగస్టు 21: ఆర్జీ-2 ఏరియా వర్క్‌షాప్ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకట్రామ్ రెడ్డి శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం జీఎం కార్యాలయంలో ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు సన్మానించారు. ఎస్‌వోటు జీఎం సత్యనారాయణ, ఇంజినీర్ యాదయ్య, పీఓ నాగేశ్వరరావు, అధికారులు ఎర్రన్న, రఘురాం, సుధాకర్ ఉన్నారు.
- కమాన్‌పూర్, ఆగస్టు 21 : ఏవో రామకృష్ణను ఫర్టిలైజర్ షాపు యజమానులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. ఇక్కడ కోలేటి రామన్న, ఆకుల సదయ్య, శ్యామ్, శ్రీనివాస్, కోలేటి అన్షుమ్, మాదాసు మహేశ్, ఆకుల హరీష్, శంకర్ ఉన్నారు.

నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన

- రామగిరి, ఆగస్టు 21: కల్వచర్లలో పురాతన రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో భూసాల కమల-సత్యనారాయణ స్వామి, ఆయన కుమారుడు శ్రీనివాస్ నాయుడు-రమ్యల సహకారంతో నవగ్రహ మండప నిర్మాణం చేపట్టారు. బుధవారం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించారు. అర్చకుడు కంజెర్ల సాగర్ ఆధ్వర్యంలో మహోత్సవాలు జరుగుతాయని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి తెలిపారు.

మోడల్ సిటీగా రామగుండం

- సింగపూర్ తరహాలో ఇక్కడ స్మార్ట్ పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు
- అక్టోబర్‌లోగా రూరల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు
- త్వరలోనే రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

కోల్‌సిటీ, ఆగస్టు 21: రామగుండంను మోడల్ సిటీగా తీర్దిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామ ని, సింగపూర్ తరహాలో ఇక్కడ స్మార్ట్‌పార్కింగ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.29.50 కోట్ల నిధులతో గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌లో నూతన రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్ల ఏర్పాటుకు బుధవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గోదావరిఖనిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామనీ, వ్యాపారులకు భద్రత, అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యేను అభినందించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కూడా ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి రామగుండంకు నిధు లు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. రామగుండంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అక్టోబర్‌లోగా రూరల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ ద్వారా ప్రతి ఏటా దాదాపు వెయ్యి మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. అలాగే రామగుండంలో ఉన్న పాత 63.5 మెగావాట్ల పవర్ స్టేషన్ స్థానంలో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు అతి త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులకు ప్రతి ఒక్కరికి రూ.2లక్షల రుణ మాఫీ తప్పకుండా జరిగి తీరుతుందన్నారు. నాడు బీఆర్ఎస్ పార్టీ రూ.లక్ష రుణ మాఫీ చేయడానికి ఐదు సంవత్సరాల సమయం తీసుకుంటే తాము ఏడాదిలోనే రూ.2లక్షలు మాఫీ చేస్తుంటే ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. ఆరు నూరైనా ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ శ్రీకాంత్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే రామగుండం అభివృద్ధి

అన్నిరంగాల్లో తీర్చిదిద్దాం : రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

కేసీఆర్,కేటీఆర్‌ల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న చందర్

గోదావరిఖని, ఆగస్టు 21: 'బీఆర్ఎస్ హయాంలో, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలోనే రామగుండం నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశాం. ప్రగతి పథంలో నడిపించామని' రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులు బుధవారం ప్రారంభమైన సందర్భంగా గోదావరిఖనిలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి పురపాలక శాఖ మంత్రి, ప్రస్తుత పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రామగుండం అభివృద్ధికి రూ.200కోట్ల సీఎం గ్రాంట్ నిధులు మంజూరు చేయించామన్నారు. అలాగే రామగుండం నవ నిర్మాణ సభను ఏర్పాటు చేసి కేటీఆర్‌ను ఆహ్వానించి కార్పొరేషన్ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ 9 నెలల పాలనలో ఈ ప్రాంత అభివృద్ధి కుంటుపడిపోయిందని మండిపడ్డారు. ఈ ప్రాంత అభివృద్ధికి బీఆర్ఎస్ ఎంతో కృషిచేస్తుందని, వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండాకు ప్రజలందరూ మద్దతు తెలుపాలన్నారు. ఇక్కడ కార్పొరేటర్ కృష్ణవేణి, నాయకులు అచ్చివేణు, చల్లగురుకుల మొగిళి, పిల్లి రమేష్, నారాయణదాసు మారుతి, చెలకలపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, నీరటి శ్రీనివాస్, కౌటం బాబు, ప్రశాంత్‌కుమార్, కిరణ్, పాలమడుగుల కనకరాజ్, శ్రావణ్, ముద్దసాని సంధ్యారెడ్డి, గుంపుల లక్ష్మీ ఉన్నారు.

విండో మాజీ చైర్మన్‌కు విప్,ఎమ్మెల్సీ పరామర్శ

నర్సింగరావును పరామర్శిస్తున్న విప్ అడ్లూరి

ధర్మారం,ఆగస్టు21: నంది మేడారం సింగిల్ విండో మాజీ చైర్మన్, బొమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పూస్కూరు నర్సింగరావును ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. నర్సింగారావు సతీమణి భారతి గుండె పోటుతో హైదరాబాద్‌లో మరణించగా మంగళవారం రాత్రి బొమ్మారెడ్డిపల్లి గ్రామానికి మృతదేహాన్ని తీసుకు వచ్చారు. విప్,ఎమ్మెల్సీ బుధవారం నివాళులర్పించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి పరామర్శించి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు గ్రామ శివారులో అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ నార బ్రహ్మయ్య, ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లా నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,గుర్రం మోహన్ రెడ్డి పరామర్శించిన వారిలో ఉన్నారు.

జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలి

పెద్దపల్లి, ఆగస్టు21: జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం హైదారబాద్ నుంచి వీసీ ద్వారా జాతీయ రహదారుల భూసేకరణపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణను పూర్తి చేసి జాతీయ రహదారుల అథారిటీ అప్పజెప్పాలని సూచించారు. మంచిర్యాల -వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ 4 వరుసల రహదారికి భూసేకరణ వేగవంతం చేయాలని, ఆర్బిట్రేషన్ కింద వచ్చిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేసి రైతులకు చెల్లింపులు చేయాలన్నారు. వీసీలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంథని ఆర్డీవో వీ హనుమానాయక్, డీఎఫ్‌వో శివయ్య, మంథని, రామగిరి, ముత్తారం తహసీలార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాఖీ పౌర్ణమి ఆదాయంలో ఖని డిపో టాప్

- రాష్ట్రంలోనే నంబర్ వన్
- 24 గంటల్లో ₹60లక్షల ఇన్‌కం

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 21: రాఖీ పౌర్ణమి రోజు ఆదాయంలో గోదావరిఖని ఆర్టీసీ డిపో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. పండుగ సందర్భంగా అంటే ఆదివారం అర్ధరాత్రి 12 గంటల తర్వాతి నుంచి సోమవారం అర్ధరాత్రి 12గంటల వరకు రాష్ట్రంలోని 97 డిపోల్లో గోదావరిఖని డిపోకు ₹60,05,590ల ఆదాయం వచ్చింది. అందులో మహాలక్ష్మీ పథకం కింద ₹30,54,008 రాగా, చార్జీల ద్వారా ₹29,51,582 ఆదాయం లభించినట్టు డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు. దీనికి తోడు ఆక్యూపెన్సి రేషియోలో 100కు 125 శాతం సాధించినట్టు వివరించారు. మహాలక్ష్మీ పథకంలో 78,395మంది మహిళలు, 28,353 మంది పురుషులు ప్రయాణించారని, మొత్తంగా 76,383 కిలో మీటర్ల మేర బస్సులు తిరిగాయని తెలిపారు. గతేడాది రెండోస్థానంలో నిలిచిన గోదావరిఖని డిపో, ఈసారి ప్రథమ స్థానంలో నిలువడం ఆనందంగా ఉందని, ఉద్యోగులు అంకిత భావం, సమష్టి కృషితోనే గుర్తింపు వచ్చిందని డిపో మేనేజర్ వివరించారు.

సాయంపేటకు వలస జీవి మృత దేహం

ధర్మారం,ఆగస్టు21: ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లిన సాయంపేట వాసి ఆవుల ఓదెలు విగత జీవిగా ఇంటికి చేరాడు. ఓదెలు అప్పుచేసి జనవరి 15న దుబాయ్‌కు వెళ్లాడు. జగిత్యాలకు చెందిన గల్ఫ్ ఏజెంట్ చేసిన మోసంతో ఓదెలు మృత్యు వాతపడిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం దుబాయ్‌లోని ఇండియన్ ఎంబసీని అప్రమత్తం చేయడంతో ఓదెలు మృత దేహాన్ని స్వగ్రామం పంపడానికి ఏర్పాట్లు చేసింది. దీంతో ఎట్టకేలకు దుబాయ్ నుంచి ఓదెలు మృత దేహంసాయంపేటకు చేరింది. కాగా సాయంపేటకు అంబులెన్స్‌లో స్వగ్రామానికి చేరుకోకముందే మార్గం మధ్యలో ధర్మారం పోలీస్ స్టేషన్‌లో మృతుడి భార్య వర్షిణి జగిత్యాలకు చెందిన గల్ఫ్ ఏజెంట్‌పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఫిర్యాదు చేసింది. బుధవారం రాత్రి కుటుంబ సభ్యులు అశ్రునయనాలతో కూతురు చిన్నారి అధ్యశ్రీతో అంత్యక్రియలు జరిపించారు.

రుణమాఫీ దరఖాస్తుల పరిశీలన

ధర్మారం,ఆగస్టు21: మల్లాపూర్, కటికనపల్లి రైతు వేదికలో రైతు రుణ మాఫీ కోసం వచ్చిన దరఖాస్తులను జిల్లా వ్యవ సాయ అధికారి దోమ ఆదిరెడ్డి పరిశీలించారు. రైతుల నుంచి వస్తున్న సమస్యల్లో ప్రధానంగా ఆధార్ సమస్యలు, నో డేటా ఫౌండ్ ,కుటుంబ సభ్యుల నిర్ధారణ ఉన్నవారు సంబంధిత రైతు వేదికలలో దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సలహాలు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో ఏవో బండరాజు , ఏఈవోలు కే శివకృష్ణ, కే సతీష్ రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 21 : పరస్పర బదిలీల్లో భాగంగా జిల్లాలోని కేజీబీవీల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో డీ మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని కేజీబీవీల్లో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, పీజీసీఆర్టీ, సీఆర్టీ, పీఈటీ, ఏఎన్ఎం, అకౌంటెంట్ పరస్పర జిల్లా/అంతర్ జిల్లా పరిధిలో బదిలీల కోసం 2024 ఆగస్టు 1వ తేదీ నాటికి రెండేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు https://school.telangana.gov.in/ISMS/ వెబ్‌సైట్‌లో ఈ నెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మాల మహానాడు నిరసన

గోదావరిఖని, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపు మేరకు బుధవారం గోదావరిఖని చౌరస్తాలో మాలహానాడు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించి దళితులను బలహీన పరుస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇక్కడ మాల మహానాడు నాయకులు పిట్టల వెంకటేష్, మాలే మధు, నంది నాగేశ్వర్‌రావు, ఎరుకల లింగమూర్తి, నూకల మండయ్య,దాసరి రామస్వామి, రమేశ్, దిగుట్ల మల్లయ్య, రాజకిషోర్, దీపక్, సుధీర్, నాగరాజు, బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

భారత్ బంద్ సక్సెస్

మంథని/రామగిరి ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాల మహానాడు చేపట్టిన భారత్ బంద్ బుధవారం సక్సెస్ అయింది. ఉదయం నుంచే వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులను మాల సంఘం నాయకులు మూసి వేయించారు. మాల మహానాడు నాయకులు కట్ట శ్రీనివాస్, కట్ట రవి, గాదం అభిలాష్, మేదరి రామ్మూర్తి, కట్ట కిరణ్, కట్ట వెంకటేశ్, రౌతు అరుణ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణను రేగడిమద్దికుంటకు చెందిన దళితులు వ్యతిరేకించారు. అల్లీపూర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశమై ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని వెల్లడించారు. నాయకులు కోదాటి రాజకొమురయ్య, కోదాటి మహేందర్, బొల్లం శంకర్, పోచమల్లు, ఈసారపు నరేశ్, బైరం సందీప్, రాగుల కంకేశ్ దేవసాని రాజేశ్, దేవసాని రఘు, కోదాటి హేమంత్ పాల్గొన్నారు.

నేడు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చ

పెద్దపల్లి, ఆగస్టు21: నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై గురువారం సమీ కృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చర్చా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశ పెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై జిల్లాలోని రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికా రులు, నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని సూచనలు సలహాలు అందించవచ్చని పేర్కొన్నారు.

విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

మృతి చెందిన ఎద్దు

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు21: వెన్నంపల్లి లో బండి రమేశ్ కు చెందిన ఎద్దు బుధవారం విద్యుత్ షాక్ తో చనిపోయినట్లు రైతు తెలిపాడు. చేన్లో గుంటుక తోలుతుండగా, ఒడ్డు పక్కన విద్యుత్ స్తంభానికి వేసిన సపోర్ట్ వైర్ కు కరెంట్ సరఫరా అయ్యి, షాక్ గురై అక్కడిక్కడే చనిపోయింది. ఎద్దు విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మెడికోకు నివాళి

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 21: కోలకత్తాలో మెడికో హత్యాచారం ఘటనకు నిరసనగా శ్రీవాణీ డిగ్రీకళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో వైద్యురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌లు బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, కరెస్పాండెంట్ రేకులపల్లి శశాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం

పుట్ట మధూకర్‌ను సన్మానిస్తున్న నాయకులు

మంథని, ఆగస్టు21: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను రాజగృహలో లక్కేపూర్, జిల్లెలపల్లి గ్రామస్తులు మంగళవారం సన్మానించారు. ఈ రెండు గ్రామాలను కొత్త జీపీలుగా ఏర్పాటుకు కృషి చేసిన పుట్ట మధుకు ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఏగోళపు కమల శంకర్ గౌడ్, జక్కుల ముత్తయ్య, అత్తె చంద్రమౌళి, మాజీ జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మాజీ సర్పంచ్‌లు కనవేన శ్రీనివాస్ యాదవ్, మిట్ట సత్యనారాయణ,ఎంఎస్ రెడ్డి, రవీందర్ ఉన్నారు.

పరామర్శ